నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం లక్ష్యం

- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

విశ్వంభర,మెట్ పల్లి: జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈనెల 28వ తేదీన కోరుట్ల పట్టణంలోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పత్రిక సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు 50 కి పైగా కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని పదవ తరగతి నుండి డిగ్రీ పీజీ వరకు చదివిన విద్యార్థులు యువకులు అర్హులేనని అన్నారు ఇట్టి అవకాశాన్ని వినియోగించాలని అనుకుంటున్నా క్యూఆర్ కోడ్ ద్వారా ఎన్రోల్ కావాలని మరిన్ని వివరాలకు క్రింద తెలిపిన నెంబర్లకు7693636313, 99483355333ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు, కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దె చెల్లించలేదంటూ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి తాళం



విశ్వంభర, ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ని ఎదులాబాద్ రైతు భవనంలో గత నాలుగు సంవత్సరాలనుండి జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భవనం రైతులది ఈ భవనానికి అద్దె చెల్లించాలంటూ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నాలుగు సంవత్సరాలనుండి అద్దె వసూలు చేస్తున్నారని, గత నెల చెల్లించకపోవడంతో గురువారం ఉదయం గేటుకు తాళం వేశారని శిక్షణ పొందుతున్న మహిళలు వాపోయారు సంబంధిత అధికారులు ఈ భవనం స్వాధీనం చేసుకొని తాళం తెరిపించాలని కోరుతున్నారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

విశ్వంభర, ఇనుగుర్తి: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యాన పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీకి శుభాభినందనలు తెలుపుతూ త్వరలో దేశానికి ప్రధాని కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పార్టీ మండలధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా నేత బైరు అశోక్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము,కాలేరు శివాజీ,గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,తుమ్మనపల్లి సతీష్,కొయ్యడి యాకాంతం,బైరు శ్రీనివాస్,బొమ్మెర రమేష్ గౌడ్,ధర్మయ్య, చెడుపాక శేఖర్,చెడుపాక రవి, వీరన్న,బాలు, కిషన్,వల్లంల మురళి, చందు,మహేందర్,సూర్య నాయక్,సుధీర్,సందీప్,తిరుపతి రెడ్డి,యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలలో బదిలీలు సహజం

విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఏఎస్ఐ , బాల్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్ ఉద్యోగ బదిలీ అవుతున్న సందర్భంగా ఆమనగల్లు పోలీస్ స్టేషన్ లో ఉత్తమ సేవలందించినందుకు గాను ఆమనగల్లు జేఏసీ నాయకులు అవ్వారి శివలింగం, దాస్యం నరేందర్,,శేఖర్ బిజెపి నాయకులు విక్రమ్ రెడ్డి రవి రాథోడ్ శాలువాతో సత్కారం చేసి వారిని అభినందించారు. సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో బదిలీలు సహజమని ఉద్యోగంలో మంచి పేరు సంపాదించడం మాత్రమే అలవాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లేష్, తో పాటు ఎర్రవోలు మహేష్, లండన్ మల్లేష్, గోరటి భరత్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

విశ్వంభర, భూదాన్ పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని రాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. తల్లులకు ఈసీసీ ఈ ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని చిన్నారులకు ఆటపాటలతో ఫ్రీ స్కూల్ బోస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శివరాణి , సంతోష, చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మోతే మండలం విభళపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన మంత్రి

విశ్వంభర, సూర్యాపేట: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మోతె మండలం విభళాపురం గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్య లు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవెర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరంకి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.విభళాపురం గ్రామం లో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని మిగిలిన వారు కుడా త్వరగా పనులు మొదలు పెట్టాలని, ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్ లతో కలిపి 400 600 చదరపు అడుగుల్లో నిర్మించాలని సూచించారు.బేస్ మెంట్ పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు.ఇది ఆరంభం మాత్రమే అని ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని ఎవరికీ ఇల్లు రాలేదని అభద్రతకి గురి కాకుండా ఉండాలని సూచించారు.జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి ,రెండు విడతలలో రెండు లక్షలు వచ్చినాయా అని అడగగా ఒక లక్ష వచ్చాయి మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయాని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమమ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడగగా హ వచ్చాయి సార్ అని తెలిపారు. అలాగే స్లాబ్ పూర్తి అయినా పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు.గత పాలకులు పదేండ్లు ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వకుండా కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకొని పదేండ్ల కాలంలో 8.19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మీరు ఎన్నుకున్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతి నెల అసలు కొంచెం వడ్డీ కలిపి 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు. గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతొ సామాన్య రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు వారిని, ధరణి ని బంగాళఖాతంలో కలిపారని అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలిగించుకొని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా, భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు,అధికారులు, ప్రజల సూచనలతో రూపొందించటం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 20 వరకు వస్తున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్య కి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్య లు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డి వోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చిన వారు ఉన్నారని, అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రైతులు ఇబంది పడకుండా పారదర్శకంగా చట్టం అమలు చేయాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజల కొరకు సంక్షేమ పనులు ఒక్కోకిటి అమలు చేసుకుంటూ వెళ్తున్నామని ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతుందని ఇప్పటికే 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్య సేవలు,సన్న బియ్యం పంపిణి,సన్న వడ్లకి 500 బోనస్, 40 శాతం డైట్ ఛార్జిల పెంపు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జిల పెంపు, 200 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా కింద సాగుకి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12,000 చొప్పున 4 లేదా 5 రోజులలో అందరికి అకౌంట్ లో పడతాయని తెలిపారు. పేదవారికి ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ఒక్కోక్కిటి అమలు పర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజలందరూ మంచిని మంచిగా తీసుకోవాలని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వాన్ని కి ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉండాలని కోరినారు.కోదాడ శాసనసభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా విభళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజ లందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో వేణు మాధవ రావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏ ఈ నాగ రత్నమ్మ ,కార్యదర్శి సురేష్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు విమాన ప్రమాదం బాధాకరం

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

విశ్వంభర, కోదాడ : ఇటీవల బెంగళూరు విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదం అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.గురు వారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కమిటీ సాధారణ 4 వ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్పర్సన్ విజ్ఞప్తి చేశారు.ఏళ్ల తరబడి పశువుల క్రయవిక్రయాలతో జీవనం సాగిస్తున్న పశువుల వ్యాపారస్తుల పొట్టకొట్ట వద్దని వ్యాపారస్తులను కొంతమంది కావాలని బజరంగ్దళ్ పేరుతో భయపెట్టి వాహనాలు ఆపి పోలీసులకు సమాచారం ఇచ్చి వాహనాలు పట్టించి రసీదులు ఉన్నప్పటికీ అక్రమ కేసులు పెట్టిస్తున్నారని లక్షల రూపాయల పెట్టి దూర ప్రాంతాల నుండి కొనుగోలు చేసిన పశువులను గోశాలలకు తరలిస్తున్నారని దానివల్ల చాలామంది గంగిరెద్దుల కుటుంబాలకు చెందినవారు రోడ్డున పడతారని వ్యాపారస్తులు రాక వ్యాపారం లేక సంత నడవక అభివృద్ధి చెందదని వారు తెలిపారు.కోదాడ సంత నుండి వచ్చే వాహనాలు మాత్రమే అడ్డగించటం జరుగుతుందని పలువురు రైతులు,గంగిరెద్దుల వ్యాపారస్తులు చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో సమస్యను మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్తావని హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి తోనే నియోజకవర్గలకు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బషీర్,గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్ ,డైరెక్టర్లు వీరబాబు,మల్లు వెంకట్ రెడ్డి,చింతకుంట్ల సూర్యం,అభిరామ్,అమర్ సింగ్,నాగవేణు,శ్రీనివాస్,మణెమ్మ,వెంకటేశ్వర్లు,శ్రీను,నర్సిరెడ్డి,అకౌంటెంట్ శ్రీను,సూపర్వైజర్ రంజిత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతు ప్రభుత్వంలో అన్నదాతలకు అన్యాయం జరగదు : కే ఎల్ ఆర్

మహేశ్వరం మండలంలో ప్రతీ రైతుకు భరోసా ఇచ్చేలా కృషి

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డి

విశ్వంభర, మహేశ్వరం : వ్యవసాయం చేసే ప్రతీ అన్నదాతకు రైతుభరోసా అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.కందుకూరు, మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు భరోసా డబ్బులు అందేలా చూస్తానని లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి దృష్టికి తీసుకురావటంతో వెంటనే సంబంధిత వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు కేఎల్ఆర్.అర్బన్ ప్రాంతంలో భూములున్న రైతులందరికీ ఇవ్వాలని కోరుతానని కిచ్చెన్న చెప్పారు. మహేశ్వరం మండలంలో 12వేల 978 ఎకరాలు, కందుకూర్ లో కొంత భూమి, బాలాపూర్ మండలంలో 3వేల ఎకరాలను అర్బన్ ప్రాంతంగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు.అర్బన్ ప్రాంతంలో సైతం సీజన్ బట్టి పంటలు, మామిడి, జామ, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ఇబ్బందులు లేకుండా తప్పకుండా రైతు భరోసా, బీమా, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు.రైతు ప్రభుత్వంలో ఏ ఒక్క కర్షకుడికి అన్యాయం జరగదన్నారు. విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని ఎవరూ పట్టించుకోవద్దని కిచ్చెన్న తెలిపారు.

టోనీ బ్లెయిర్ సంస్థతో తెలంగాణ ఒప్పందం



విశ్వంభర, తెలంగాణ భ్యూరో : బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో గురువారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. న్యూ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైసింగ్ 2047' విజన్ డాక్యుమెంట్, రాష్ట్ర అభివృద్ధి చర్యలు, సుస్థిర అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ బ్లెయిర్‌తో చర్చించారు. 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో రూపొందిన ఈ విజన్.. కోర్ అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ జోన్‌లలో పేదల సంక్షేమం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలనపై దృష్టి సారిస్తుందని రేవంత్ తెలిపారు. ఐటీ, ఫార్మా, ఆరోగ్యం, విద్య, పునరుత్పాదక శక్తి రంగాలలో 16 నెలల్లో 3 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించారు.

తొమ్మిది ఐటీ టవర్లు, Tఫైబర్ ద్వారా డిజిటల్ ఇన్‌క్లూజన్, 40 గిగావాట్ల పునరుత్పాదక శక్తి, 1000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, మునీ రివర్‌ఫ్రంట్ పునరుజ్జీవనం, కుల గణన, 42% బీసీ రిజర్వేషన్ వంటి ప్రభుత్వ చర్యలను వెల్లడించారు. సుస్థిర నిబంధనల ఆధారంగా అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ ఈ దిశగా సాగుతున్నందుకు బ్లెయిర్ హర్షం వ్యక్తం చేశారు. AI, స్పోర్ట్స్, లైఫ్ సైన్సెస్, హెల్త్, ఫార్మా హబ్‌లతో నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలపై బ్లెయిర్ ఆసక్తి చూపించారు. TBI ద్వారా తెలంగాణకు సాంకేతిక సలహాలు, గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్ అందిస్తామని హామీ ఇచ్చారు.

రాబోయే తరానికి దిక్సూచి.. రాహుల్ గాంధీ

విశ్వంభర, హైదరాబాద్ : రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిక్సూచి అని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆయన ఒత్తిడి మేరకే కులగణనపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని వారు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రులు కేక్ కోశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కళాకారుల ప్రదర్శనలు అలరించాయి. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని, దాని ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిందని చెప్పారు. మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమనడానికి దళిత ఎమ్మెల్యేనైన తనకు మంత్రి పదవి రావడమే నిదర్శనమని పేర్కొన్నారు.ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం, ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌ల ఆధ్వర్యంలో కేకు కోశారు. వేడుకల్లో పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ అమెర్ అలీఖాన్, పీసీసీ ఉపాధ్యక్షులు టి.కుమార్‌రావు, జగదీశ్వరరావు, ముజాహిత్ ఆలం ఖాన్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ప్రీతం, కాల్వ సుజాత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ప్రేరణగా రాహుల్ పోరాటం: మహేశ్‌కుమార్‌గౌడ్

రాహుల్ గాంధీ పోరాటం యువతకు ప్రేరణగా, ప్రజలకు ఆశగా నిలుస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 'ఎక్స్' వేదికగా రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'నిజాయతీ, ధైర్యం, రాజ్యాంగ విలువలతో ముందడుగు వేస్తూ.. సామాన్యుల ఆకాంక్షలకు గొంతుగా నిలుస్తున్న ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ. ఈ జన్మదినం మీకు ఆరోగ్యాన్ని, ఆయుష్షును, మరిన్ని విజయాలను తీసుకురావాలి' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

మావోయిస్టులకు సహకరించినట్లు ఆధారాలేంటి?

ఫోన్ల అక్రమ ట్యాపింగ్‌పై ప్రభాకర్‌రావుకు సిట్ ప్రశ్నలు

విశ్వంభర, హైదరాబాద్ : ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విడతలవారీగా విచారిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా విచారించగా.. గురువారం నాలుగోసారి సుదీర్ఘంగా మాట్లాడింది. ఉదయం 11 గంటల సమయంలో సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ను ఎనిమిదిన్నర గంటలకుపైగా ప్రశ్నించింది. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు రాజకీయనేతలు, ఐఏఎస్‌లు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులకు సంబంధించి వందల సంఖ్యలో ఫోన్లపై నిఘా ఉంచడానికి గల కారణాలపై మరోసారి ఆరా తీసింది. మావోయిస్టులకు సహకరిస్తున్నారనే కారణాన్ని చూపి లీగల్ ఇంటర్‌సెప్షన్(ఎల్ఐ)కి అనుమతి తీసుకోవడంపై కీలక ప్రశ్నలు వేసింది. ఈ కారణం చూపే తమ నుంచి అనుమతులు తీసుకున్నారని హోంశాఖ అప్పటి ముఖ్య కార్యదర్శి డా.జితేందర్, నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్ లిఖితపూర్వక వాంగ్మూలాలు ఇవ్వడంతో సిట్ దీనిపైనే ప్రశ్నలడిగినట్లు సమాచారం. ''మీ బృందం ఎవరిపైన అయితే నిఘా పెట్టిందో వారు మావోయిస్టులకు సహకరించారనేలా ఏమైనా ఆధారాలున్నాయా? రోజుల వ్యవధిలోనే పందల సంఖ్యలో నేతలు, జర్నలిస్టులు కూడబలుక్కుని మావోయిస్టులకు సహకరించారని ఎలా భావించారు? ఒకవేళ మావోయిస్టులకు సహకరించడమే నిజమైతే అందుకు సంబంధించి శాంతిభద్రతల ఠాణాల్లో కేసులెందుకు నమోదు కాలేదు'' అని ప్రశ్నించినట్లు తెలిసింది. వీటికి సమాధానాలు చెప్పడంలో ప్రభాకర్‌రావు విఫలమైనట్లు సమాచారం. దర్యాప్తునకు ఆయన సరిగ్గా సహకరించడం లేదనే భావనకు సిట్ వచ్చినట్లు కనిపిస్తోంది. తప్పుదు సమాధానాలు చెబుతున్నారని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ముందు కూడా ఆయన ఇదే తరహాలో సమాధానాలు దాటవేస్తే దర్యాప్తునకు సహకరించడం లేదనే విషయాన్ని సిట్.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. విచారణ క్రమంలో 'ఎమ్మెల్యేలకు ఎర'కు సంబంధించి సైతం ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ ముగిసిన అనంతరం రాత్రి సుమారు ఏడున్నర గంటల సమయంలో ప్రభాకర్‌రావు తిరిగి వెళ్లిపోయారు. శుక్రవారం ఆయన్ని సిట్ మరోసారి విచారణకు రమ్మంది.